# కాంగ్రెస్ మాయమాటలను ప్రజలు నమ్మరు

- ఎవరెన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్‌దే విజయం
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవడం ఖాయం
- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- తుంగతుర్తిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



శాలిగౌరారం: ఇటుకులపహాడ్ గ్రామానికి వేసే రోడ్డు నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

తుంగతుర్తి, అక్టోబర్ 4 : కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్య మంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధ వారం మండల కేంద్రంలో వెంపటి రోడ్డులో రూ.కోటి 10 లక్షలతో నిర్మించిన నూతన క్యాంప్ కార్యాలయం, వసతి గృహాన్ని ఎమ్మెల్యే ప్రారం భించి మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథ కాలు ఒక లక్షా 20 వేల ఎకరాలకు కాళేశ్వరం ద్వారా సాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్, 13 వేల మందికి కల్యాణలక్ష్మి, 50 వేల మందికి ఆసరా పింఛన్లు, దళిత బంధు, రైతు బీమా, కేసీ ఆర్ కిట్, రుణమాఫీ వంటి పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. నియోజకవర్గంలో తలపెట్టిన ఆశీర్వాద సభ, అభి వృద్ధి సభలు అనుకున్న దానికంటే రెట్టింపు దశలో ప్రజలంతా ఆశీర్వదించినట్లు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా తుంగతుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పలువురు నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఇటుకులపహాడ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

శాలిగౌరారం : మండలంలోని మాదారం కలాన్ గ్రామం నుంచి ఇటుకులపహాడ్ గ్రామం వరకు 3.6 కిలోమీటర్ల దూరంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి సీఆర్ఆర్ గ్రాంట్ నుంచి మంజూరైన రూ.3.50 కోట్లతో రోడ్డు నిర్మాణానికి శిలాఫలకాన్ని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించి అన్ని వర్గాల ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని అన్నారు. అంతర్గతంగా ఉన్న రహదారులను సీసీ రోడ్లు, బీటీ రోడ్లుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ఒక లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు.

కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి, వైస్ ఎంపీపీ కందుల అనిత, సర్పంచ్ జెర్రిపోతుల మంజులాచంద్రమౌళిగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వి, తాసీల్దార్ పాల్ సింగ్, ఎంపీడీఓ లక్ష్మయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్ బాబు, చివుట సైదులు, అక్కెనపెల్లి శ్రీరాములు, సుల్తాన్ ఎల్లయ్య, బీనబోయిన లక్ష్మయ్య, మామిడి రమేశ్, చింతల శంకర్, వెంకటపతి పాల్గొన్నారు.

# జిల్లా ఓటర్లు

**ఓటరు తుది జాబితా విడుదల చేసిన ఎన్నికల సంఘం**

# 14,26,480

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 4(నమస్తే తెలంగాణ) : జిల్లాలో గతంతో పోలిస్తే ఓటర్ల సంఖ్య మరింతగా పెరిగింది. గత ఆగస్టు 21న విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా జాబితాలో 13,84,525 మంది ఓటర్లుగా ఉన్నారు. అప్పటి నుంచి ఎన్నికల సంఘం ఆదేశం మేరకు జిల్లా అధికార యంత్రాంగం ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పుల గురించి సుమారు నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. 18 ఏండ్లు నిండిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తూనే పాత జాబితాలోని అనర్హులను ఏరివేయడం, చిరునామాల మార్పులు, తప్పొప్పుల సవరణకు అవకాశం కల్పించింది. అందుకోసం ఆగస్టు 26,27 తేదీల్లో, సెప్టెంబర్ 2,3 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌ఓలు అందుబాటులో ఉంచి స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. ఇందులో రాజకీయ పార్టీలను, వివిధ విభాగాల అధికారులను భాగస్వాములను చేసింది. స్పెషల్ డ్రైవ్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రత్యేకంగా పరిశీలించి చర్యలు చేపట్టారు. వీటన్నింటి తర్వాత బుధవారం ఓటర్ల తుది జాబితాను వెల్లడించారు. ముసాయిదా జాబితాతో పోలిస్తే నల్లగొండ జిల్లాలో తుది జాబితాలో 41,955 మంది ఓటర్లుగా అదనంగా వచ్చి చేరారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే దేవరకొండలో 10,252, నాగార్జునసాగర్‌లో 5,149, మిర్యాలగూడలో 6,930, నల్లగొండలో 7,722, మునుగోడులో 5,248, నకిరేకల్‌లో 6,654 మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారు. అయితే నల్లగొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో నాగార్జునసాగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉండడం విశేషం. దేవరకొండ, మునుగోడుల్లో మాత్రమే పురుష ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది.

### పోలింగ్ కేంద్రాలు 1,766

జిల్లాలో తుది పోలింగ్ కేంద్రాల సంఖ్యను కూడా ఖరారు చేశారు. తాజాగా జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 1,766 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అయితే గతంలో 1747 కేంద్రాలే ఉండగా అదనంగా 19 పోలింగ్ కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో 3, మిర్యాలగూడలో 7, మునుగోడులో 9 పోలింగ్ కేంద్రాలు పెరుగడంతో మొత్తం సంఖ్య 1,766కు పెరిగినట్లు ఎన్నికల అధికారుల వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల ఎంపిక విషయంలోనూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కాగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు కొత్తగా ఓటు నమోదుకు చివరి అవకాశం కూడా కల్పించారు. నామినేషన్ల దాఖలుకు తుది గడువుకు పది రోజుల ముందు వరకు ఓటర్ నమోదు అవకాశం కల్పించినట్లు అధికారులు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమని ప్రకటించారు.

**అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా తుది ఓటర్ల వివరాలు**

| నియోజకవర్గం | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|
| దేవరకొండ | 1,22,161 | 1,19,29 | 15 | 2,41,467 |
| నాగార్జున సాగర్ | 1,12,613 | 1,15,947 | 20 | 2,28,580 |
| మిర్యాలగూడ | 1,11,169 | 1,14,434 | 23 | 2,25,626 |
| నల్లగొండ | 1,16,487 | 1,21,326 | 53 | 2,37,866 |
| మునుగోడు | 1,24473 | 1,23,996 | 05 | 2,48,474 |
| నకిరేకల్ | 1,22,021 | 1,22,442 | 04 | 2,44,467 |
| మొత్తం | 7,08,924 | 7,17,436 | 120 | 14,26,480 |

## మెకానిక్ కుటుంబానికి గుత్తా అమిత్ ఆర్థిక సాయం

నల్లగొండ, అక్టోబర్ 4: జిల్లా కేంద్రానికి చెందిన సైకిల్ మెకానిక్ సలీం ఇటీవలే గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి గుత్తా వెంకట్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. ఈ మేరకు ఆ సాయాన్ని బుధవారం మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు హన్ను, హరిక్రిష్ణ, ఓఎస్‌డీ గోవర్ధన్, పీఏ రాంప్రసాద్ సలీం ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేసి పరామర్శించారు.

## బతుకమ్మ చీరెల పరిశీలన

తిప్పర్తి, అక్టోబర్ 4: దసరాసందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరెలు ఎంపీడీఓ కార్యాలయానికి బుధవారం చేరాయి. దీంతో జడ్పీ డిప్యూటీ సీఈఓకాంతమ్మ వాటి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాలకు త్వరలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. బతుకమ్మ చీరెలు, క్రీడ సామగ్రి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఆమె వెంట సూపరింటెండెంట్ దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సైకిళ్ల పంపిణీ

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 4 : రాయగిరి జడ్పీహెచ్ఎస్‌లో వివేరా హోటల్స్ అధినేత సద్ది వెంకట్‌రెడ్డి ఆర్థిక సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో బుధవారం ఆరు విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. రోటరీక్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షుడు పక్కీరు కొండల్‌రెడ్డి, పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

బొమ్మలరామారం, అక్టోబర్ 4 : మండలంలోని రంగాపూర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సర్పంచ్ రామిడి ప్రభాకర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సింహ, ఎంపీటీసీ ఎర్వ హేమంత్ రెడ్డి, వార్డు సభ్యులు –పాల్గొన్నారు.

## గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరసన



మిర్యాలగూడ : తపాలా కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మిర్యాలగూడటౌన్, అక్టోబర్ 4: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం పట్టణంలోని తపాలా కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు పుట్టల రవి, కరుణాకర్, సుధాకర్, వెంకట్‌రెడ్డి, సత్యం, కరీముల్లా, నాగరాజు, జీవానందం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### చిట్యాలలో..

చిట్యాల : అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘాల జేఏసీ పిలుపు మేరకు చిట్యాలో తపాలా ఉద్యోగులు బుధవారం సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో అనేక సేవలు చేస్తున్న తపాలా ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హరీశ్‌కుమార్, అంతటి నర్సింహ, జానీ పాషా, నాగేశ్వర్‌రావు, రవీందర్, భార్గవ్‌రామ్, రవి, శివ, స్వామి, మహేశ్, వహీద్, చందన, స్వప్న, దివ్య, వాణి పాల్గొన్నారు.



నర్సింగ్‌భట్లలో గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తున్న గోవర్ధన్, దేప వెంకట్‌రెడ్డి

## నర్సింగ్‌భట్లలో సబ్సిడీ గొర్రెల యూనిట్ల పంపిణీ

నల్లగొండ రూరల్, అక్టోబర్ 4 : మండలంలోని నర్సింగ్‌భట్లలో రెండో విడుతలో మంజూరైన 30 మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను మండల పశువైద్యాధికారి కోట్ల సందీప్‌రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కంచర్ల భూపా ల్‌రెడ్డి ఆదేశానుసారం గొర్రెల యూనిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్ప ంచులు చామ కూరి తేజస్విని, గుండెబోయిన శ్రీలత, కారింగ్ సైదులు, నాయకులు తిరుమలేశ్, గుండెబోయిన జంగయ్య, బడుపుల శంకర్, గుండెబోయిన సైదులు , బొల్లెపల్లి శంకర్ , జెల్లా నర్సింహ, పుట్ట చంద్రయ్య, యనమల్ల రాములు , లింగస్వామి, గడగటి శ్రీనివాస్, సత్తయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రమదానం



స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు

నకిరేకల్, అక్టోబర్ 4 : సమ సమాజంలో స్వచ్ఛత కోసం గంట శ్రమదానం నిర్వహించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.మల్లారెడ్డి తెలిపారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలోని పరిసరాలను విద్యార్థులు శుభ్రం చేశారు. అనంతరం బస్టాండు ఆవరణలో ఉన్న నర్సరీలో పిచ్చిమొక్కలను తొలగించి పూల మొక్కల చుట్టూ గుంటలను తీశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని వ్యాధుల నుంచి రక్షించుకోవాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి యాదగిరి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరుల పాల్గొన్నారు.

## కేసు నమోదు

చిట్యాల, అక్టోబర్ 4 :కులాంతరం వివాహం చేసుకున్న యువతిని దండించిన వ్యక్తులపై చిట్యాల పోలీస్‌స్టేషన్ బుధవారం కేసు నమోదైంది. నల్లగొండ మండలం అప్పాజిపేటకు గ్రామానికి చెందిన అమరోజు స్వామి అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించి 5నెలల క్రితం చెర్వుగట్టు ఆలయంలో వివాహం చేసుకున్నాడు.ఈ వివాహం యువతి తల్లి సునందకు ఇష్టంలేదు. యువతి తల్లి కొంత కాలంగా తల్లిగారు గ్రామమైన చిన్నకాపర్తిలో ఉంటుంది. యువతి తల్లికి ఈ వివాహం ఇష్టం లేకపోవడంతో మంగళవారం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కారులో అప్పాజిపేటకు యువతిని తీసుకెళ్లి తీవ్రంగా కొట్టారు. మరల అదే కారులో చిన్నకాపర్తి గ్రామానికి తీసుకొచ్చి యువతి మెడలో ఉన్న పుస్తెల తాడు, కాళ్ల మెట్టెలు, తీసుకొని అసభ్య పదజాలంతో దుషించారు. వారి చెర నుంచి తప్పించుకున్న యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.